Reg. No. 767

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 20 { 1928 సం॥ ఏప్రిల్ నెల } సంచిక 1

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, నారాయణపేట.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, దుబ్బాక.
౩ బాకరాజు పరాంకుశరావు దేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు—నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు— నెల్లుట్ల.
౫ శ్రీమద్వెంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ రాజా వెంకటాద్రియప్పారావు, బహదరుగారు, జమీందారుగారు—నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకోండూరు
౩ జాగర్లమూడి కుప్పస్వామినాయడుగారు, కారంచేడు
౪ ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
౫ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౬ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౭ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౧౦ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౧౧ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౨ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౧౩ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౪ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౫ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా
౧౬ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౭ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగం
౧౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,

సహాయులు

౧ కానుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నాగపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తిమ్మవరం.
౬ వెలమకన్ని శోభనాద్రిరావుగారు — శోభనాద్రిగూడెం.
౭ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, పాపురం.
౮ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౯ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౧౦ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవ సరస్వతి

సంపుటము ౨౦ | జానపాడు
విభవ సం॥ చైత్రమాసము | సంచిక ౧

హరికథాస్వరూప విచారము

మనదేశమునందు హరికథ యనునది సర్వజనసాధారణమై కేవలము ఉదరంభరణమే ముఖ్యప్రయోజనము కలిగి అనధికారివిలసితమై గ్రామ్యాశభోగ సాధనమైన ఒకకులవృత్తిక్రింద మార్పుచెందియున్నది.

హరికథాసందర్భస్థాపకులయొక్క మూలసూత్రము విచారింప తగ్గదై యున్నది. బహుకాలమునుండి పశ్చిమదేశమున పండరిపురప్రాంతమున భక్తాగ్రేసరులగువారు సకలశాస్త్రకోవిదులు విధినిషేధ జ్ఞానపరులు తదనుష్ఠాతలు వైరాగ్యధనభాజనులు తత్వవేత్తలగు బ్రాహ్మణగరిష్ఠులు సంసారభ్రాంతిని విడిచి పరమేశ్వరారాధకులై తాము చెప్పుచున్న నీతుల తామనుష్ఠింపుచు శ్లో॥ తౌర్యత్రిక నినాదేన రామగోవింద కీర్తనం స్మృతియోగ ఇతిప్రోక్తః॥ అనగా రామకృష్ణాద్యవతారముల యొక్క గుణకీర్తనము మాత్రమును నృత్తగీత వాద్యపురస్సరముగా గానముచేయుటయే స్మృతియోగమని చెప్పబడును. అట్టి స్మృతియోగ పద్ధతిచే సకల వేదశాస్త్ర చర్చాపూర్వకముగా మయిమరచి గంభీరోపన్యాసముల నిచ్చుచు భక్తిబీజముల వెదజల్లి మోరోపంతు, అన్నోబా, విఠ్ఠోబా, రామదాసు, మొదలగు సంతసంఘముయొక్క నీతివాక్యములను శ్రోతల కుపదేశించుచు తాము విరాగులై ధనాశా

బద్ధులుగాక ప్రజల నుద్ధరింపబూని అనధికారులగు శ్రోతల నధికార
మార్గమునకు తీసుకొనివచ్చి తాముతరించి, ఇతరులతరింపజేయు మహా
నుభావు లెందరో నివసించియుండిరి. ఇప్పటికిని వారివంశస్థు లట్లనే
ఉదాసీనవృత్తితో భైక్ష్యజీవనము చేయుచు సర్వశాస్త్రములను చదివి
విషయపరిశోధన చేసి భక్తిపూర్వకమున హరికీర్తనమును చేయుచు
తదనుకూలంబులగు ధర్మాధర్మ భక్తిజ్ఞాన వైరాగ్యమార్గముల జూపుచు
దేశాటనము చేయుచున్న మహాపురుషు లక్కడక్కడ గానవచ్చుచు
న్నారు. ఆపురుషులు సభాస్థలియందు నిలుచుని ఉపోద్ఘాతము ప్రారం
భము చేసి సర్వశాస్త్రములయందు శంకరునివలె వైరాగ్యభావమున
శుకునివలె భక్తిభావమున ప్రహ్లాదునివలె హరికీర్తనకు ముఖ్యాంగము
లగు విషయముల నన్నిటినో శ్రోతల కుపదేశించి జ్ఞాన లహరులయందు
ముంచివేయుచు శ్రోతృచిత్తముల తన్మయత్వము నొందించుచు జ్ఞానాం
జనముచే స్వరూపవీక్షణము జేయుచుండ వారికి మహాత్మ్యాటికి పశు
ప్రాయుడైనను సాష్టాంగనమస్కారము చేయకతప్పదు. అదియే హరి
కథ. వారే వక్తలు. వారిధర్మపత్నులుకూడ భర్త్రభిప్రాయాను
సారము వారి ఉద్యమమునకు చేయూతగానుండి భైక్ష్యచర్య కంగీక
రించి నిర్లిప్తులై సంచరింతురు. అట్టి కుటుంబములోనివారే హరికీర్తన
చేయుచుందురు. వారు మహారాష్ట్రాదిదేశములయందు నివసించుచుం
దురు. ఆసాంప్రదాయమే న్యాయమగునది. దైవసన్నిధికి చేర్చునది.
అదియే హరికీర్తనము. వారే హరిదాసులు. వారే వంద్యులు. ఇట్లుండ
మన ఆంధ్రదేశమున హరికథ యనునదియేమో హరిదాసులన నెట్టి
వారో నలుబదిసంవత్సరములక్రిందట శ్రవణమైనను చేసియెరుగరు. దాని
స్వరూపస్వభావములు దూరాపాస్తములు. ప్రస్తుతకాలములో మన
దేశమునకూడా హరికథలు మెండుగా బయలు వెడలినవి. హరిదాసు

లును చాలమంది వెలసిరి. ఇది యేమిసందర్భమో కాని అవిచారితరమ ణీయమై యున్నది.

హరికథలను చెప్పువక్తలను చూడగా ఇదివరలో నేను దెలిపిన విషయములలో ఒకదానినైన వారిలో చూచుటకు నేను ప్రిజ్ఞలేనివాడ నగుచునుంటిని. వేదశాస్త్రసారగ్రాహిత్వమును సత్యశౌచనిరతియును మెచ్చోటను గాన్పింపకున్నది. తొలుత ఈదేశమునకు హరికీర్తన ప్రక్రియను తీసుకువచ్చిన మహానుభావులు పూర్వసంప్రదాయమును తెలుసుకొనక యే స్వబుద్ధివలన నిరంకుశస్వాతంత్ర్యము నవలంబించి ఒక దారినిత్రొక్కి బహురూపవేషమును తయారుచేసి దాని ననుకరించి పాటలు దరువులు హాస్యములు పిట్టకథలు హావభావములు అభినయములు వీని నంతయునుగూర్చి ఒకహరికథనుగా తమ మనస్సున నేర్పరుచుకొని ఇంతకుముందు మనదేశమందు హరికథకు యెన్నివంకర లున్నవో తెలియని శ్రోతలయెదుట ఆడిపాడి అసందర్భకలాపములచే సభవారిని విసిగింపచేసి విధినిషేధములను విడనాడి మహాత్ముల వాక్కులకు భంగము కలుగచేసిన నాట్యాచార్య పితామహులు మందాధికారులగు శ్రోతలకు గురువులై వందలకొలదిధనముల నార్జించి, నాట్యాచార్యత్వధర్మమును హరిదాసధర్మమున సంక్రమింపచేయబూని స్వకల్పిత హరికథాబహిర్నామాంకితాంతర్నటనవృత్తులను ప్రదర్శింప సాహసించిరి. అంతటితో తృప్తినొందక స్వప్నమందైనను యేగ్రంథములను చదువక స్వధర్మములనగా నేమియో తెలియక సత్వాదిగుణముల కాధార మెద్దియో యెరుగక హరికథాప్రయోజనసంబంధములను గుర్తెరుగక మందమతులై తిరుగుచున్నవారిని శిష్యులనుగా జేర్చి ఆటలను పాటలను అభినయములను ఉపదేశించి ఇదియే హరికథ యని నమ్మించి ధనసంపాదనకు నూతనమార్గముగా తయారుచేసిరి. వారు

బాగుగా ఆటపాటల కధికారులైన నేమి, ప్రజ్ఞావిశేషముల కనపరచిన నేమి, తాము చెప్పిన నీతులకు భక్తిజ్ఞాన వైరాగ్యములకు లోబడకుండిన సదాచారమునకు లోబడకుండిన ఇంద్రియనిగ్రహణశక్తి విరహితులైయుండిన నట్టివారు పరమార్థోపదేశమున కెట్లర్హు లగుదురు? ఒకరికుపదేశించు ధైర్యమెట్లు వారికి కలుగును? తాను దారితప్పియుండ అన్యు లతనిమాటలను విని యెట్లువిశ్వసింతురు? ఎట్లు పూజింతురు? ధనసంప్రాప్తి కలిగిన కలుగవచ్చును. ఆసంగతి వేరు. హాస్యరసజ్ఞునకు ధనము రాదా? బాగుగా లోకోక్తులను చెప్పగలిగిన వానికి ధనము రాదా? నాట్యకర్తలకు ధనము రాదా? వేశ్యలకు ధనము రాదా? ధనమునకు జ్ఞానమునకు సంబంధమే లేదు. తోలుబొమ్మలు నాటకములు మేజువాణీలు మొదలగు వినోదములను చూచుటకై యెందరజ్ఞులు గుంపులుగుంపులుగా చేరరు? పశ్చిమదేశమున ఉద్భవించిన హరికీర్తనము రానురాను ఇన్నివంకరలతో ఆంధ్రదేశమున అభివృద్ధినొంది ఇక్కడికి పరిసమాప్తి నొందలేక నిక యేమేమిరూపముల నొందదలచినదో తెలియకున్నది. దాసులారా! మీకు నేను చేయబోవు మనవి యేమనగా చక్కటి సంస్కృతభాషాధ్యయనముచేసి సకలపురాణములను చదివి ఆర్థికప్రజ్ఞను సంపాదన చేసి కేవలగానపరతంత్రులుగాక గంభీరోపన్యాసశక్తిని సంపాదనచేసి సన్మార్గప్రవర్తకులై నిషిద్ధకార్యములను చేయక ఆచార్యపదవికి తగిన యోగ్యతను సంపాదించి లోకపూజ్యులై పొట్టవృత్తికొరకుగాక పరమార్థబుద్ధితో లోకులకు ఉపదేశించుచు మీరు శక్యమైనంతలో దుర్వ్యసనములను పారదోలి కర్మబ్రహ్మవిచారణా సమర్థులైనయెడల ఇహమున ప్రఖ్యాతినొంది ముక్తు లగుదురు. ఇతరులను తరింపచేయగలుగుదురు. మీరు రూపాంతరము నొందవలదు. అనగా పీతాంబరధారులైయుండుట పరిహాసాస్ప

దము. అట్లుగాక సహజవేషముతోనే గంభీరోపన్యాసమును చేసి అచ్చ టచ్చట భగవద్గుణ గానము చేయుచు నీతిని బోధించుచు భక్తిరసోజ్జృంభితంబగు ఇతిహాసములను తత్కాలకల్పనలచే వెదజల్లుచు కాలక్షేపమును చేయవలయును. ఇపుడు వ్యభిచారవృత్తి యందున్న వేశ్యాకాంతలుకూడా హరికథను చెప్పుచున్నారు. వారు ఆచార్యపదవికి అర్హులా? ఇది యెంతటి యనర్థమో చూడుడు. మీకు నీతులను బోధించునది వేశ్యయా? ఆచార్యపదవిని బడయదగినవారు వంద్యులై యుండవలెనుగదా? ఇదియేమి అన్యాయము? ఇంకొకసంగతిని విమర్శింతము. హరికథ యనునది పరమార్థసాధనమా, లేక వినోదమా? ఇపుడు మనదేశమున వినోదమునే చెప్పతగియున్నది. ఏలననగా శుభకార్యములయందును ఉద్యోగీయులు బదలీలైనప్పుడు హరిదాసులును హరికథలను కట్టించుచున్నారు. పగటి వేషధారులవలె గంతులను వేయించుచున్నారు. దీనినిబట్టిచూడగా పరమార్థహేతువగు హరికథ పశ్చిమముననే అంతరించినది. అంతమాత్రమున మహాత్వము కలుగునా? అంతరంగమున పరమార్థబుద్ధిలేక తాత్కాలిక వాక్పరంపరలచే సదుపదేశములను మాత్రము సభలో వెదజల్లి మున్మ్యంతం దాసరేః పదమనురీతిని యప్పటాటనే ఆడుచున్నదాసు లెట్లు పూజార్హులగుదురు. గురువు లెట్లు వర్తించెదరో శిష్యు లట్లే వర్తించెదరు. మీరు పూర్ణముగా సంస్కృతభాషాధ్యయనము చేసి ప్రవృత్తిప్రతిపాదకంబులగు శాస్త్రమును చదివి పురాణములను చూచి సత్ప్రవర్తనము సంపాదించి నిషిద్ధకార్యములను విడనాడి భగవద్భజనానుకూలమైన గానవిద్యను బాగుగా నభ్యసించి స్వధర్మమును కాపాడుకొని హరికీర్తన చేయుడు. దీనిని నీచవృత్తిగా నొనరింపకుడు. గంతుల హరికథలకే బహుకాలమునుండి అలవాటుపడిన మనదేశపు శ్రోతలుకూడా సత్యహరికథాకాలక్షేపమును

చేసినను మెచ్చరు. అట్టివారిని సరియైన మార్గమునకు తీసుకొనిరావ డము బహు దుస్తరము. ఆత్రోవ ప్రథమముననే పడవలెను. ఇప్పుడు మనము యేమిచెప్పినను ప్రజలకు తలకెక్కదు. కాఫింగు లేదని వకడు, నామము పెట్టలేదని ఒకడు, గజ్జలు లేవని ఒకడు, గాజులు లేవని వకడు, జుట్టుకు పూవులు లేవని వకడు, గంతులు వేయలేదని వకడు, గట్టిగా అరువలేదని వకడు ఈరీతిని అనవసర ప్రస్తావనలు చేయుచుందురు. ఆహా యెంతకష్టము సద్గోష్ఠిని సలుపు మహాపండితులు హరికీర్తనము చేసిన ప్రజలను మంచిత్రోవలోనికి తీసుకొని రాగలరు. కాని ప్రస్తుత స్థితిలో యథార్థకథనముచే మూర్ఖుల చిత్తంబులను రంజింప చేయ లేక హరికథ యనునది రూపాంతరమును పొందుటచే వారు విము ఖులై తుల్లకముగా నెంచి ఉదాసీనులై యున్నారు.

ఇప్పటికైనను పండరీపురప్రాంతమున జరుగు హరికీర్తనమును విషయమును ప్రయోజనమును కనిపెట్టిన మహానుభావులకు అచటి హరికథలకును మనదేశమందలి ఆభాసములకును తారతమ్యము తెలియ గలదు. కూపస్థమండూక న్యాయమున ఇక దేనినిచూడక తాము చెప్పునదే వేదమని దురహంకారపూరితులగు వారికడ మనము చెప్పు సంగతు లన్నియు అరణ్యరోదనప్రాయము లే. అయినను దాసులలో బుద్ధిమంతులును సత్ప్రవర్తన కలవారును ముముక్షువులును యిక్కడను కలరుగాన వారుకూడ యిపుడు దేశాచారమును బట్టియే సంచరించు చున్నను నిజము తెలిసిన తాము మంచిదారిని త్రొక్కగలరను నాశతో నీవ్యాసమును వ్రాసితిని. శ్రోతలుగూడా భక్తిపరులై అట్టి మహాపురు షులనే గౌరవింతురని సమ్మోదను.

సంఘసంస్కరణము—శాసనసభలు.

వివాహవిషయములఁ బాశ్చాత్యవాతావరణ మల్లకల్లోలముగ నున్నది. నానాఁటికిని వివాహబంధచ్ఛేదనకు న్యాయస్థానము లెక్కు-వగుచున్నవి. దైవసన్నిధి నొనర్పఁబడుటచే వివాహములు పవిత్రములనియు, నట్టివివాహబంధములను ద్రెంచుటకై మానవుఁ డొనర్చు ప్రయత్నములు శోచనీయము లనియు జెరమీ టెయలరుగా రొనర్చిన యుపన్యాసములును సందలి యుదారభావములును బూర్తిగ నంతరించినవి. (Jeremy Taylor in his sermon on 'The Marriage Ring') ప్రస్తుతపరిస్థితులయందు వివాహముకూడ నొక " ఖరారునామా " వంటిదనియు, దానికి మతవిషయములతోఁగాని యితరవిషయములతోఁగాని యెట్టిసంబంధము లేదనియు వాదము ప్రబలుచున్నది. అమెరికాసంయుక్తరాష్ట్రముల నొకవత్సరమునకు సుమారు లక్షయు నేఁబదివేల వివాహములు శిథిలీకృత మగుచున్న వనిన నచటి శోచనీయ పరిస్థితులఁ బాఠకు లూహింతురుగాక. ఇంతటితో సంతసింపక పాశ్చాత్యుల భావములు వేఱుమార్గముల ననుసరించుచున్నవి. నేఁటిన్యాయ సభలయందుఁ దగుకారణములు లేక వివాహబంధమును రద్దుపఱచుకొనుటకు వీలు లేకపోవుటచే, నట్టియభ్యంతరములు లేక స్వేచ్ఛగా నుండుటకై ప్రయత్నము లొనర్పఁబడుచున్నవి. రష్యాదేశమునందు స్వాతంత్ర్యప్రేమ యనునూతనవిధానము ననుసరించి (Doctrine of free love) నేఁడు జరిగినవివాహము కొలఁదికాలములో నక్రమముగ రద్దు

పఱుచుకొనవచ్చు ననియు, నందు కెట్టి కారణములు నవసరము లేదనియుఁ దెలియవచ్చుచున్నది. స్త్రీపురుష బాంధవ్యమునకు వివాహమునకు నిచ్ఛయే కారణము గనుక నట్టియిచ్ఛయే వివాహబంధమును రద్దుపఱుచుకొనుటకుఁ బ్రబల కారణ మనియు వేఱు కారణము లనవసరము లనియు వీరియాశయము. రష్యాదేశమున నిట్టియూహలవలన లక్షలకొలఁది స్త్రీలు వారిసంతానములఁ బోషించుకొనలేక పెక్కులిడుములం బొందుచున్నారు. ఇట్టివిరుద్ధలక్షణములఁ గనులారఁ గనియుఁ బత్రికలయందుఁ జదివియుఁ, బెక్కురుమహనీయులు పాశ్చాత్యజీవితానుకరణమే మనకు మోక్షసాధన మని తలంచుచు శాసనసభల నూతన శాసనములం బ్రవేశపెట్టుచున్నారు. హిందూమతసాంప్రదాయములను, సనాతనధర్మములను, మంటఁగలుపుటకు యత్నించుచున్నారు. పాశ్చాత్యవివాహవయోనిబంధనములను వివాహముల రద్దుపఱుచుకొనుసూత్రములను జనసామాన్యమున కిష్టము లేకపోయినను శాసనమూలమునఁ బ్రాచుర్య మొనర్చి జనుల శాసనబద్ధులఁ జేయుచున్నారు. హిందూమతజీవితముల కెట్టిశాసనములు శ్రేయోదాయకములో యట్టిశాసనములమాత్రము శాసనసభలఁ బ్రవేశపెట్టవలయు ననియు, సంఘసంస్కర్తలు ప్రాచ్యపాశ్చాత్యపరిస్థితులఁ జక్కఁగఁ బరిశీలింపవలయు ననియుఁ, గేవలపాశ్చాత్యనాగరకతావలంబనమువలనఁ గలిగిన వ్యామోహమును విడువవలయు ననియుఁ గోరుచున్నాము.

శ్రీముత్తులక్ష్మిగారి వివాహపు బిల్లు.

—:000:—

ఆడపిల్లలకు ౧౪ సంవత్సరములలోపలను, బాలురకు ౧౮ సంవత్సరములలోపలను వివాహము జేయగూడదనియు, అట్టివివాహము చేసినయెడల వారిపోషణకర్తలగు తల్లితండ్రాములకు ౧౦౦౦ రు. జుల్మానా ౬ మాసముల శిక్షయు వేయవలయుననియు మదరాసు చట్టనిర్మాణసభయందు డాక్టరు ముత్తులక్ష్మిఅమ్మాళు అను ప్రభుత్వ నియమిత స్త్రీసభ్యురాలు ఒకరిజల్యూషను తెచ్చియున్నది. మతాచారములకు సంబంధించిన ఇట్టి బిల్లులను శాసనసభలయందు ప్రవేశపెట్టుట చాలతప్పుపని. వేదశాస్త్రములకు సంబంధించిన కట్టుబాటులకు వ్యతిరేకముగ నానావిధమత సంఘములకు చేరినవారల యనుమతిచేత చట్టముగాచేసి దానిని అతిక్రమించిన శిక్షించెదమనుట వెనుకటిక్రూరప్రభుత్వమని కొందఱుచెప్పిన క్రూరప్రభుత్వముకంటె క్రూరమయినపనిగాని ప్రజాసమ్మతమయిన బ్రిటిష్ ప్రభుత్వమునకు తగినపనికాదు. ప్రజల యభిప్రాయమును ప్రభుత్వమువారికి తెలుపుటకెయి యేర్పడిన పత్రికలు ఇట్టిబిల్లులయందు ప్రజలకుగల ప్రతికూలమును ప్రభుత్వమువారికి తెలుపక ప్రబలాందోళనము చేయక తమకుగల వ్యక్త్యభిప్రాయమే జనాభిప్రాయముగ సాహసించి వ్రాయుట తగదనియు సూచించుచున్నారము. ఇట్టియశాస్త్రీయవివాహముల నాచరించినయెడల సంఘక్షేమమని పత్రికాధిపతులు మరికొందఱు హృదయపూర్వకముగ నమ్మినను వానిని నమ్మినవా రాచరించి బాగుపడుచున్నయెడల వారినిచూచి ఇతరులుచేసి బాగుపడుట యుక్తమగును గాని శాసనపూర్వకముగ బలాత్కరించుటమాత్రము తగదుగదా. ప్రజలు త్వరలో మేల్కాంచి ఇట్టిబిల్లులకు ప్రబల ప్రతికూలాందోళన మొనర్చెదరుగాక ! పత్రికాధి

పతులయినవారలు తమతమయభిప్రాయములను సంపాదకీయటిప్పణి యందు ప్రకటించుట యుచితముకాని అనౌచిత్యము లేనంతవఱకు ఇట్టి విషయములను గూర్చినవ్రాతలను తమతమ వ్యక్త్యభిప్రాయమునకు విరుద్ధమయినంతమాత్రమున అట్టిసాంఘికాభిప్రాయమును దేశాభిప్రాయమును లోకమునకు తెలుపనియెడల తాము లోకవంచక పదమునకు గురియగుదు రను విషయమును మఱువకూడదు. ఇట్టిసంకుచితాభిప్రాయమును వదలుట మంచిదని విజ్ఞప్తి నొనర్చుచున్నాఁడను. ఇట్టి న్యాయమును అవలంబించని పత్రికాధిపతులకు జనసముదాయమే తగిన గుణపాఠము నేర్పగలదు. ప్రాచీనాచారపరాయణులగు భారతీయాంగనలెవ్వరు ప్రత్యేకముగ తమతమ యభిప్రాయముల పరపురుషులకు తెలుపుట కిచ్ఛగింపరు. ఆధునిక విద్యాప్రభావమువలన మతాచారసాంఘిక నియమముల నతిక్రమింప సంసిద్ధులగు కొందఱు స్త్రీలయభిప్రాయము నండగాఁగొని శాస్త్రవిరుద్ధకృత్యముల మతాచారవిషయములందు బలాత్కారముగ శిక్షాపూర్వకముగ జొప్పించినయెడల దానివలన జరిగెడి సంఘక్షోభమునకు తాము గురిగాకతప్పదు.

కల్లవైద్యుఁడు.

—(o)—

రేపల్లె తాలూకా పెదపులివఱ్ఱు గ్రామ కాపురస్థులయిన భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు బ్రాహ్మణులు వీరు చిన్నతనము నుండియు పరోపకారమునం దతికుతూహలముగలవారు. సంగీతము నందున రాజకీయమునందే గాక బోఁ శంట్లన్ అను వీరికి వైద్యము

నందుకూడా క్రొత్తగా పరిచయముగలిగినది. రమారమి 7-8 సంవత్సరములనుండి వీరు కట్లవైద్యము చేయుచున్నారు. ఇప్పటికి వీరు బాగుజేసిన కేసులు షుమారు 200 పయిగా వుండవచ్చును. వీరివద్దకు వచ్చినవారిలో నిరుత్సాహపడినవారు లేరు. శరీరములోని బొమికలను నరములను సరిగా గురితించి అతికించుటలో వీరిప్రజ్ఞ నిరుపమానమైనది. మదరాసు జనరల్ హాస్పటల్ మొదలగు దొరతనపు డాక్టరులుగూడా కుదురజాలవని త్రిప్పిపంపిన కేసులుగూడా వీరివల్ల కుదుర్పబడినవని వ్రాసిన వీరిప్రతిభ వెల్లడికాగలదు- మొన్నమొన్న యిట్టిదేయగు రేపల్లె తాలూకా బోర్డుప్రెసిడెంటుగారగు దేవినేని బసవయ్యచౌదరిగారి ఇంటిలో బాగుజేసియున్నారు-డిటో తాలూకా చింతమోటు కాపురస్థులు వేములపల్లి నాగయ్యచౌదరిగారి యింటిలో వీరు బాగొనరించిన కేసుగూడ అనితరసాధ్యమైనది. ఈవిషయమున వీ రింతగా పనిచేయుచున్నను ప్రతిఫలముగా నొక పైసయైన గైకొనుటలేదు. ప్రతిఫలరహితమైన వీరిసహాయమువల్ల బీదసాదలెందరో సుఖపడుచున్నారు. వీరికి దొరతనమువారుగాని డిస్ట్రిక్టుబోర్డువారుగాని తాలూకాబోర్డువారుగాని అన్నివిధముల సహాయము చేసినచో వీరిసహాయము లోకుల కమూల్యముకాగలదు.

— ఇంగ్లీషు చదివిన బ్రాహ్మణసంఘసంస్కారకులు. ♦ —

హిందూదేశ మాంగ్లేయులు పరిపాలింప దొరకొనినదాదిగ అయిరోపాఖండవాస్తవ్యులయాచారములు మనసంఘమునఁ జొప్పించి, వర్ణాశ్రమ ధర్మముల నిరసింపుచు నెల్లచందముల నీమతము వే ఱంటఁ బెల్లగించి వైవఁ గొంద ఱాంగ్లేయభాష చదివిన బ్రాహ్మణులే

ప్రయత్నింపుచుఁ దమయుద్దేశము, లిట్టి వని లోకులకుఁ దెలియుట కై కాబోలుఁ దైనికపత్రికలు, మాసపత్రికలు పక్షపత్రికలు, వారపత్రికలు, ప్రకటింపుచు, సందువర్ణాశ్రమధర్మముల ఖండింపుచు, శ్రుతిస్మృతులలోఁ దమవాదముల కనుకూలములై పూర్వపక్షవాక్యభాగములుండునేని వానిం గొనుచు, నా శ్రుతిస్మృతులందే తమవాదములకు బ్రతికూలములైనవాక్యము లుండునేని వానిం జూపక మఱుఁగుపఱచి రజస్వలావివాహములు చేయుట ఋషిసంప్రదాయ మనియును విధవావివాహములు శాస్త్రీయము లనియును, సర్వవర్ణస్థులతో వైవాహికసంబంధబాంధవ్యములు నెఱపవచ్చు ననియు, ఎల్లజాతులవారితో నేకపంక్తిని భోజనములు సలుపవచ్చుననియును, మనమతసంప్రదాయము తెలియఁగక యుగ్గుపాలతోఁగూడ నింగ్లీషుభాష నభ్యసింపుచ ననవరతము మనమత మెట్టిదో యెఱుఁగని యైరోపాదేశస్థులతో జెలిమి సలుపుచు, నాంగ్లేయభాషలో వ్రాయఁబడి, యాపశ్చిమఖండవాస్తవ్యులనాగరికత (Culture) తెలుపునట్టి గ్రంథములే చదువుచు నాపశ్చిమఖండవాస్తవ్యుల యాచారములే మేలని గ్రహింపుచు, వానిఁ మనసంఘమునఁ జొప్పించిన, సంఘము మంచిస్థితికి వచ్చునని తలఁచుచుండు బాలురకును, బాలికలకును, బోధింపుచు నెడనెడ సభలు గావింపుచు నందుపన్యాసము లొనర్చుచుఁ దమయుద్దేశము లనుష్ఠానమునకుఁ దేర, సర్వవిధములఁ బ్రయత్నింపుచున్నారు. అట్టి సంఘసంస్కారకులు నుడువునట్టినుడువులు, వ్రాయునట్టివ్రాతలు, దబ్బర లని వర్ణాశ్రమధర్మనిరతులగు మనపండితులు రూపింప నెరవులేక యెటువోను దోఁపక వ్యర్థముగఁ బొద్దుపుచ్చుచున్నారు. వెండియు నీసంఘసంస్కారకులకుఁ గల ద్రవ్యోపపత్తి మనపండితులకు లేనందునను, పత్రికాముఖంబునఁ దమభావములు వెల్లడిపఱచునలవాటులు వారికి లేమింజేసియు, సంఘసంస్కారకులు వ్రాయువ్రాతలెల్ల "యకస్పార్టిడిక్రీ" క్రిందఁబడిపోవుచున్నవి.

ఇంగ్లీషు చదువు బ్రాహ్మణబాలురస్థితి.

—:o:—

బ్రాహ్మణమహాజనులారా! పూర్వ మింగ్లీషు చదివిన బ్రాహ్మణులలో మొదటికారున కుద్యోగములు దొరతనమున సులభోపాయమునఁ జిక్కినవి. వారిలో ననేకు లిప్పుడు విశ్రాంతివేతనములు గైకొనుచున్నారు; అనేకులు స్వర్గస్థులైరి. రెండవకారునకు ఉద్యోగములు దొరతనమునఁ బూర్వమంత సులభముగ లభ్యపడకపోయినను, కొంచెము కష్టపడినవారికి దొరకుచుండినవి. వారును విశ్రాంతివేతనములు గైకొనుచుఁ గైకొనఁబోవుచున్నారు. మూఁడవకారునకు ఉద్యోగములు చిక్కుట బహుకష్టమయ్యె; నాలవకారునకు ఇఁక ఉద్యోగములు చిక్కవు. అయిన, వీరిస్థితి ఏమి? నాల్గుముక్కలు ఇంగ్లీషుభాషతప్ప వీరికి మఱే భాషయు రాదు; వేఱొండువృత్తియు తెలియదు. ఇంగ్లీషువిద్యకై ఉన్న ద్రవ్యము వెచ్చించిరి. వ్యాపారము చేయుటకొండె, సేద్యము చేయుటకొండె, మును సంచి కావలయును. దానికిఁ ధైర్యము లేదు. బి. ఏ బి. యల్. పరీక్షలలోఁ గృతార్థులైనా మని చెప్పుకొనుచుఁ దామధరించు ప్రేలాడు నంగీలు కాలిజోడములఁ దన్నుచుండ, "మా కుద్యోగమియ్యండి; మా కుద్యోగ మిప్పించండి.," అని దొరతనమున నొండె, రైల్వేకంపెనీల నొండె, ఉద్యోగాపేక్షతో, ఒక్కొక్కతెల్లదొరకో, మఱే బ్రాహ్మణేతరునకో వంగివంగిదండములు పెట్టుచు బి. ఏ., బి. ఏ. ఆనర్సు, మున్నగుపరీక్షలం గృతార్థులైనవారు ప్రార్థింపఁగా, నాయధికారులు, "నీవు బాపఁడవు; నీ కుద్యోగ మీయము." అని దాక్షిణ్యము సుంతేనియుఁజూపక వాక్రుచ్చుచున్నారు. అట్టుద్యోగములకై బహుసంకటములకు లోనగు బియేలయొక్కస్థితి యిట్లుండఁగా, వారికన్న దక్కువ పరీక్షలందు భగ్నమనోరథు లైనవారియొక్కయు, అందుఁ గృతార్థ

లైనవారియొక్కయు స్థితిగతులు వర్ణింపఁదరమా? ఒకింత యాలోచింపుఁడు. ఇప్పుడు వ్రాసినవ్రాత లతిశయోక్తు లనికాని యసత్యము లనికాని తలఁచి వర్ణాశ్రమధర్మనిరతు లగు బ్రాహ్మణు లుపేక్ష చేయఁగూడదు. ఇప్పు డింగ్లీషు చదివి, జీవనోపాధి చిక్కక యవస్థపడు బ్రాహ్మణబాలురస్థితి ఇట్టిదేసుమీ. ఇప్పుడు ఇంగ్లీషుచదివిన వీరికే బ్రతుకు తెరువు చిక్కనపుడు, వెండియు, నిక నుగ్గుపాలతోఁగూడ ఎ. బి. సి. డి. నేర్వఁబోవు బాపనకూనలస్థితి యెట్లుండఁబోవునో, బుద్ధిమంతు లగు నోచదువరులారా! మీరే యోచింపుడు.

"హిందూదేశమున బ్రిటీష్ దొరతనము ప్రారంభమైనది మొదలు నేఁటివఱకు, బ్రాహ్మణులే సకలశాఖలం దుద్యోగములు చేసి ధనము గడించుచు వాసియు వన్నెయుంగాంచిరి. వీరు ఉన్నత స్థితియం దుండుట బ్రాహ్మణేతరులు చూచి వారిస్థితికి తాము రాను బ్రయత్నించి యందుఁ గృతార్థులై కృతార్థు లగుచున్నారు. ఈబ్రాహ్మణేతరులు నేఁడు కాకపోయినను, రేపైనను, ఇప్పుడు బ్రాహ్మణులున్నస్థితికి రాకపోరు; మున్ముందటికి వచ్చెదరు! అప్పుడు వీరియున్నతింగాంచి వీరిస్థితికి రాను బ్రాహ్మణేతరులలో హీనజాతులవారు ప్రయత్నించి, యందుఁ గృతార్థులై వీరిస్థానములఁ దామాక్రమించుకొందురు; వారలలోఁ జదువునేర్చుకొని, పదుగురిలోఁ దలయెత్తి, తమకును దక్కిన యగ్రజాతులంబలె మేధాసంపత్తికలదని చూపుచు నాంగ్లేయ భాషలో నుత్తీర్ణులై యుద్యోగపదవులు పొంది వానివలనిలాభములు వడయువారు కొందఱిప్పుడు కలరు. ఇట్టిస్థితివారి కెల్లరకు రాకపోదు. అప్పు డిప్పు డధికారపదవిలోనుండు బ్రాహ్మణేతరులు మనబ్రాహ్మణులవలెనే పరిహాసాస్పదులగుదురో, కారో చూడవలసియున్నది.

హిందూ మహమ్మదీయ మైత్రి.

కారణములతో నేమి పని ? హిందూదేశము అనేకజాతులకు నిలయమైనది. ఒక్కొక్క జాతి ఒక్కొక్క కాలమున ప్రబలి ఆధిపత్యమును కొనసాగించినది; గాని ఒక్క మహమ్మదీయజాతి మాత్రమే సింహాసనమునుండి విచ్యుతమైపోయినను ఈదేశమును అంటిపెట్టుకొని యున్నది.

ఈతీరున మహమ్మదీయులు హిందువుల సొత్తునకు భాగస్వాములు అయినారు. అయితే యిప్పుడు ఈయుభయజాతులను వేఱొక విదేశీయజాతి పరిపాలించుచున్నది. ఈకారణమువలన రాజకీయముగ గాని ఆర్థికముగగాని ఈరెండుజాతులకును ప్రత్యేకావకాశములు లేవు.

హిందువులకు స్వరాజ్యవాంఛ కలిగినది; గాని మహమ్మదీయులు కలిసివచ్చినగాని అది నెఱవేరదు. అయితే మహమ్మదీయుల భావసరణి ఒక్క హిందూదేశముమీఁద మాత్రమే లేదు.

ఈమాటకు హిందువులయందే అనేకులు ఉక్కిరి బిక్కిరి అయ్యేదరు. దీనికి నిదర్శనము లేక పోలేదు.

ట్రిపోలీయుద్ధముతో మహమ్మదీయుల భావప్రపంచము సంక్షుభితమైపోయినది. వెంటనే మహమ్మదీయ మహాసామ్రాజ్యనిర్మాణమునకు ఊహలు కొనలుసాగినవి. మహమ్మదీయజాతి యిప్పుడు అంగబలమునందును అర్థబలమునందునుగూడ మంచిస్థితిలో లేకపోయినను మతాభిమానము కావలసినంతకంటె అధికముగనే యున్నది; గావున ఈయూహలు హటాహుటినడకలతో పెరిగిపోయినవి.

హిందువుల స్వరాజ్యవాంఛ మహమ్మదీయులు కలిసివచ్చిన గాని నెఱవేఱదని చెప్పియుంటిమి. స్వరాజ్యసంపాదనమున ప్రవృత్తులై యున్నవా రందఱును—ముఖ్యముగా గాంధిగారు ఈయుభయజాతులకును మైత్రిని సాధింపఁజూచుచున్నారు. మఱువవద్దు. మన పెద్దలు ఉన్నదా లేదా యనిన న్యాయస్థానములయందలి లేఖ్యములు (Records) సాక్ష్యము ఇచ్చుచున్నవి. కరాచీన్యాయస్థానపు లేఖ్యములో టర్కీదుస్థితిని గుఱించిన దుఃఖము ఉరకలు వేయుచున్నది. అహమ్మదాబాదు న్యాయస్థానపు లేఖ్యములో హిందూదేశదుస్థితిని గుఱించిన విషాదము పొంగిపొరలిపోవుచున్నది.

హిందూమహమ్మదీయమైత్రిని సాధింపఁబూనిన కొందఱ వ్రాతలలో ఉపన్యాసములలో కృతకృత్యతపొడ చూపుచున్నది. కాదా మఱి? వీరు వారి మసీదుల నిర్మాణములకు చందాలు ఇచ్చుచుండఁగా వారు వీరి దేవాలయములను నేలమట్టము గావించుచున్నారు. వారి స్త్రీల మర్యాదకు భంగకర మని కాళేశ్వరరావుగారివంటి ప్రముఖులు రోషనారా, జేబున్నిసాలవంటి నాటకములను తత్ప్రదర్శనములను గర్హించుచుండఁగా వారు హిందూరమణులను చెరపట్టుచున్నారు. వీరు వారి ఖిలాఫత్తునుగుఱించి విచారించుచుండఁగా వారు వీరిని మళయాళమునందును పంజాబునందును మర్దించుచున్నారు. ఇదియేనా మైత్రి? స్వరాజ్యసాధన కవసరమైన మైత్రి కిదియేనా లక్షణము ?

హిందూదేశస్వరాజ్యప్రాప్తికి హిందూమహమ్మదీయమైత్రియే ముఖ్యమనియెదరా? అయితే అది యింకను దృష్టిపథమున లేదు.

విషయసూచిక.

——(:o:)——

నాగరఖండము.

నవమాశ్వాసము.

కం॥ శ్రీకార్తికమాసాంతఃప్రాకటరుద్రాభిషేక బాడబజనతా
స్తోకాన్నదానయుత ! నాకౌకోరత ! శ్రీపరాంకుశావని నేతా ! ౧

ఆ॥ అవధరింపు. శౌనకాదిమును ల్పురాణార్థవేదియగుచు నవనిలోన
యశముగాంచినట్టి యా రౌమహర్షణి చక్కి మరలి మరల సవినయముగ. ౨

తే॥ "విజ్ఞ ! యేద్రవ్యసమితి నేవేళలోన నెట్టివిప్రులఁ గూర్చుండఁబెట్టి శ్రాద్ధ
మాచరింపంగవలయునో యావిధాన మెల్ల వాకుప్రివ్వ" నానతం డిట్టులనియె.

వ॥ దీనిఁ దొల్లి హరిశ్చంద్రు నాత్మజుండగు రోహితాశ్వుండు మార్కండేయు నడిగియుండె. హరిశ్చంద్రుండు స్వర్గతుండగుటయు రోహితాశ్వుఁడు రాజ్యంబు చేయునెడఁ దీర్థయాత్రాప్రసంగంబున మార్కండేయుండు సరయూసాగరసంగమంబు నకుఁ జని స్నాతుండై పితృదేవతలకు విధిపూర్వకంబుగాఁ దర్పణంబువిడిచి సార్థక నామంబగు నయోధ్యం బ్రవేశింపఁ దదాగమనంబు విని రోహితాశ్వుండు పాద చారియై సమ్ముఖంబుగాఁ జాలదూరగ మరిగి సాష్టాంగ నమస్కారంబు సలిపి. ౪

శ్రాద్ధకల్పము

కం॥ "స్వాగతమునీకు. మతియును స్వాగతము. త్వదంఘ్రిరేణు సంస్పర్శముచే
బాగుగ మన్మూర్ధజతతి తా గడియించెం బవిత్రతను-ధన్యుఁడ నేన్." ౫

వ॥ అని చేయివట్టి పేరోలగంబునకుఁ దోడుకొనిపోయి పెద్దగద్దియం గూరు చుండఁబెట్టి తాను వినయావనతుండై దోయిలిఘటించి క్రిందఁగూర్చుండి. ౬

ఆ॥ "నిరభిలాషుఁడైన నీవిందు రాఁ గతంబేమొ నిజముచెప్పు మోమహాత్మ !
యీయరానివస్తువేనియు నిచ్చెద మద్గృహాగతునకు మాటనిలుప." ౭

వ॥ అని మధురంబుగా మనవిసేయుటయు మార్కండేయుం డిట్లనియె. ౮

తే॥ "తీర్థయాత్రాప్రసక్తి నేతెంచినార మిచ్చటికి. రేపుప్రొద్దున నేగఁగలము
మరల సరయూనదీసంగమమునకేము. నిరభిలాషులకును దర్శనీయ ముండు. ౯

తే॥ ఉత్తమబ్రాహ్మణుని స్వయముద్భవమగు లింగమును సాగరముఁగూర్చి లీలనేగు
నదిని గన నొక్కదినపుశేనస్నుతోలఁగునంచుఁ జెప్పిరి శాస్త్రజ్ఞులైనవారు " ౧౦

వ॥ అని యిట్లు వాక్రుచ్చి సవినయంబుగా నెదుట నిల్వఁబడియున్న యన్నర
నాయకుం బొడగాంచి ౧౧

తే॥ "నీవు చదివిన వేదముల్ నీదుశ్రుతము నగ్నిసాక్షికముగను బెండ్లాడఁబడిన
నీ కళత్రంబులును మఱి నీదుధనము సఫలమయ్యెనె మానవసార్వభౌమ ! " ౧౨

వ॥ అని ప్రశ్నించుటయును రోహితాశ్వుం డిట్లనియె. ౧౩

తే॥ "నా పఠించినవేదముల్ నాదుశ్రుతము నగ్నిసాక్షికముగను బెండ్లాడఁబడిన
నా కళత్రంబులును మఱి నాదుధనము సఫలమగుటన నెట్లు వాచంయమేంద్ర ! "

వ॥ అని యిట్లడుగుటయును వెండియును మార్కండేయుండు ౧౪

సీ॥ "అగ్నిహోత్రఫలంబు లవనీతలాధ్యక్ష ! యజురాదికములైన యాగమములు.
శీలవృత్తఫలంబు చిత్రభానుకులీన ! కడువిమర్శించినయెడల శ్రుతము.
రతిపుత్రఫల లహోరాజన్యమూర్ధన్య ! యగ్నిసాక్షిగఁ బెండ్లియైన స్త్రీలు.
దత్తపుత్రఫలంబు ధర్మాధ్వసంచార ! యార్జింపఁబడినట్టి యఖిలధనము.
నీవిధంబెఱింగి యీ వస్యవిధమును మానవలయు నెపుడు మానవేంద్ర !
యస్మదుక్తవిధి నిహాముత్రఫలకాంక్షు లందఱికిని గార్యమగును శౌండ ! " ౧౫

వ॥ అని వక్కాణించి పురాణరాజర్షులయు విశేషించి దేవర్షులయుఁ జిత్రకథ
లం జెప్పుకొనుచుఁ గూర్చుండుటయు నందొక్కకథ యవసానంబున రోహితాశ్వ
మహీపతి యమ్మునిశ్రేష్ఠుదిక్కు మొగంబై ౧౬

కం॥ "భగవానుఁడ ! ద్విజతతికిం దగుగతి శ్రాద్ధాచరణము తప్పనిపనియౌ
నుగదా ! బహుభేదము లం దగుపడుఁ. దత్కల్పమును దయం జెప్పఁగదే " ౧౭

వ॥ అని యడుగుటయు వెండియును మార్కండేయుం డిట్లనియె. ౧౮

కం॥ "నిజమే యడిగినవాఁడవు భుజభవ ! శాఖావిభేదములచే శ్రాద్ధ
వ్రజమందును భేదంబులు ద్విజతతి కేర్పడియె. దానిఁదెల్పెద నీకున్. ౨౦

తే॥ కాన నానర్తవసుమతీజానికి మును భర్తృయజ్ఞునిచేఁ జెప్పఁబడినయట్టి
శ్రాద్ధలక్షణమును సకృచ్ఛ్రముగ నీకుఁ జక్కవచియింతు రోహితాశ్వ! వినుమయ్య.

ఆ॥ సొంతయాశ్రమమున సుఖముగాఁ గూర్చున్న భర్తృయజ్ఞుకడకుఁ బరమభక్తి
నరిగి కేలుమోడ్చి యానర్తభూపాలుఁ డెంతయునుమృదూక్తి నిట్టులనియె. ౨౨

ఆ॥ పితృభీష్టమైన పృథుశ్రాద్ధకల్పముం జెప్పుమో మహాత్మ ! యిప్పుడీవు.
నాదుపితరులెల్ల నాచేత శ్రాద్ధమం దర్చితులయి తృప్తినందునటుల. ౨౩

సీ॥ శ్రాద్ధకర్మమునకు సముచితంబైనట్టి కాలంబదెద్ది త్రికాలవేది !
యాకార్యమందు సమర్హంబులైనట్టి ద్రవ్యంబులెయ్యవి తాపసాగ్ర్య !

అటు భోక్తలుగనుండ నెటువంటిద్విజులకు యోగ్యతకలదయ్య యోగివర్య !
యెటువంటివారల నేటి యందుఁబరిత్యజింపంగవలయును శ్రీలిసురేంద్ర !
మఱియుఁ దచ్ఛ్రాద్ధమందున మంచివనుచు నేని నుపయోగపఱుపనౌ వానిచంద్ర!
యంతయునునాకు నగ్గలంబైనకరుణ నానతీయంగదయ్య యోయమివరేణ్య ! ”
కం॥ అని యిట్లు వచించుటయును ననఘుతముండైన భర్తృయజ్ఞుఁడు కృప న
జ్జననాథుదిక్కుమొగమై మనమునధ్యానించుచభవు మఱియిట్లనియెన్. ౨౫
ఆ॥ “ ఎద్దివినుటవలన నిమ్మహి మానవుల్ శ్రాద్ధఫలముఁ బడయఁజాలియుందురో
యత్యుదీర్ణమైన యాశ్రాద్ధకల్పంబు నుడువువాఁడ వినుము పుడమిఱేఁడ ! ౨౬

— ♦ అమావాస్యాశ్రాద్ధావశ్యకత ♦ —

తే॥ శ్రాద్ధ మమవసనాఁ డవశ్యంబుగాను బెట్టవలయును సతము కోవిదజనంబు.
దాన స్వర్లోకసౌఖ్యంబు తప్పకబ్బు. నటుల సంతానమునుగల్గు నవనిపాల ! ౨౭
సీ॥ శీతబాధార్దితుల్ వీతిహోత్రప్రావరణముల కై యాతురపడునట్లు
దారిద్ర్యపీడితు ల్ధనసంచయంబును హృదయంబునం దిచ్ఛయించుభంగిఁ
గర్షకు ల్సస్యంబు కడుఁబెరుంగుటకుఁగా వృష్టి ప్రతీక్షించువిధముగాను
జకప్రాకము లుష్ణసమయంబునం బ్రొద్దుపొడుపునకై యాసపడువడువున
నాఁకటంగుంది పితరులు నమను గోరుచుందు. రటుగాన నయ్యెడ నుదకముననొ
శాకముననొ యొనర్పనౌ శ్రాద్ధకర్మ. మంతఁ బితరులకగుఁ దృప్తి. యఘుసుదోలఁగు.
ఉ॥ ఆఁకలి పెల్లునం బితరులందఱు మారుతరూపులై యమన్
వాకిలిఁగాచియుండెదరు. వారికి శ్రాద్ధము పెట్టి భక్తిమై
లోకులు తృప్తిసేయవగు. లోప మొనర్చినఁ బ్రొద్దుగ్రుంకునం
దాఁక వసించి దుఃఖమునఁ దర్లుదు రుస్సురటంచుఁ దిట్టుచున్ ” ౨౯
తే॥ అనుడు నానతఁజనపతి “ మునివరేణ్య ! శ్రాద్ధ మమవసనాఁ డేలసలుపవలయు ?
మృతులు కర్మానుకూలమౌగతికిఁజనక సుతునిసదనము నేటికిఁ జొత్తురయ్య. 30
కం॥ ఈ సంశయంబు నామది నో శంయమివర్య ! కలిగె. నున్నదియున్న
ట్లీసర్వం బెఱిఁగింపుము ” నా సంతసపడుచు నతఁడు నగుమొగమొప్పన్. 3౧
తే॥ సత్యమిద్ది మహాభాగ ! జనులు స్వస్వకర్మముల కనుగుణమైనగతిని గందు.
రింక నిజవంశజునియింటి కెటులవత్తు రనెడివిచికిత్సఁ దీర్చెద నవధరింపు. 3౨
తే॥ చచ్చిపోయినవా ర్స్వవంశంబు పుడమి నుండునందాఁకఁ గ్రమ్మఱ నుదయమంద.
రందుఁ బుణ్యాత్మకు ల్దివి నకృతపుణ్యు లంతకునిలోకముననను వసింతు రధిప ! 33

చం॥ మఱియొక మేనుపూని యట మంచియొ చెడ్డయొ కర్మపుంఫలం
బరమరలేకయుడ్చు త్రిదశాలయవాసులకుం గృతాంత మం
దిరమునకుండువారికిని నిచ్చలునాఁకలియుం బిపాస ము
మ్మరమగుచుం ద్రిపూరుషులమట్టుకు నుండు మహీపురంధరా! ౩౪

ఆ॥ తండ్రివైపు మూఁడుతరములవఱకును దల్లివైపు మూఁడుతరములవఱ
కాఁకలియును దప్పి యలజడిగుడిపెడిం గాని యవలనుండ దోనృపాల! ౩౫

తే॥ శుభమొ యశుభమొ తనకర్మ ముభయము లనుభవించి కుల మంతరించిన వెనుకమరల
వచ్చిపడుదురు పుడమిపై వసుమతీశ! త్రాడుముడియూడిపడు కుండజాడదోఁప.

తే॥ అట్లుగాన విచక్షణు లన్వయంబు నిలుపుకొనుటకు యత్నంబు సలిపిరెట్లొ
యౌరసునిదొట్టి పుత్రులం దేరినేని గాంచవలయును నీఁక నేమిగలదు చెప్ప ౩౭

కం॥ ద్వాదశవిధసుతసంతతి నేదేని దురదృష్టవశత నేర్పడకున్నన్
భూదయితా! పితృగుప్తికిఁగాఁ దత్తిప్పలమునాటి కను సాకవలెన్. ౩౮

ఆ॥ జమ్మితోడఁ బెండ్లిసల్పంగఁబడినట్టి రావి నెంతదాఁక గస భరించు
నంతదాఁకఁగూడ నవ్వారివంశంబు క్రమముగాను బెంపుగాంచు భూప! ౩౯

ఆ॥ రావిచెట్టువేసి రహిఁ బెంచినటువంటి పంచజనులు పుడమిఁ బడి యఘమున
విడువఁబడి శుభంబు పడయుచత్యుత్తమయోనియందుఁ బుట్టు వొందఁగలరు ౪౦

కం॥ కావునఁ బ్రతిదివసంబును జ్యావర! పితృగణముగూర్చి యన్నము నుదకం
బీవలయుఁ. దత్స్వరూపులఁగా వారలఁ జేరుకొందురిగద ధర్మజ్ఞుల్. ౪౧

కం॥ పితృతర్పణముంజేయక యతిసాహసులగుచు మున్నె యన్నముతిన్నన్
మతిమాలి జలముద్రావిన క్షితిని బితృద్రోహులగుచుఁ జెడుదురువారల్. ౪౨

కం॥ క్షుత్తృష్ణాపీడితులై నిత్తెముఁ గృశియింత్రువారు నిశ్శంకముగా.
నుత్తమలోకమునందే యెత్తువడుదు రన్న ముదక మిడువా లేమిన్. ౪౩

చ॥ అనుదినముం బయోన్నముల నంశుకచందనకుంకుమాదులన్
ఘనపితృమేధముఖ్యములఁ గాంక్షఁ బ్రితర్పితులై పితాళ్లు కో
రిన సకలార్థము ల్కరుణ రెక్కొన నిచ్చెద. రేలపెక్కు. లో
యనఘ! త్రివర్గముం గలుగు నాపితృపాదుల పూజనంబునన్. ౪౪

కం॥ ప్రతిదినమును శ్రద్ధాయుతఁ బితృతర్పణమాచరింప బిట్టలసెడి దు
ష్కృతులెల్లరును ద్విపాత్తులు ధుతశృంగులు నైనయట్టి దున్నలు తలఁపన్." ౪౫

కం॥ అనియిటు వక్కాణించుడు జననాథునిమది మఱొక్కసందేహము గ
ల్గిన భర్తృయజ్ఞనామక మునివరునకుఁ గేలుమోడ్చి మొగి నిట్లనియెన్. ౪౬

కం॥ "ఇకఁగొన్ని పుణ్యకాలము లకలంకా! బహువిధముల నలరెడిఁగాదే.
యొక్క యమవసనాఁడే తప్పక శ్రాద్ధం బేలపెట్టవలసెను జెపుమా. ౪౭

౧౧ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు
౧౨ చిక్కరాజు మట్టుపల్లి రావుగారు, చెలమర్తి.
౧౩ రాచకొండ వెంకటరామయ్యగారు, ఎనమదల
౧౪ నారాయణరావుగారు, దాతారుపల్లి
౧౫ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు-పాపుర
౧౬ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు
౧౭ భాస్కరరాయని వెంకటరామయ్యగారు, వంగపల్లి
౧౮ కవులూరి నరసింహారావుగారు, తాలూకా గుమాస్తా-నర్సారావుపేట
౧౯ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౨౦ బేలూరి రామన్న గుప్తగారు, సదాశివునిపేట
౨౧ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౨౨ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౨౩ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం
౨౪ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం
౨౫ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - గుంటూరు
౨౬ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౨౭ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౨౮ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.
౨౯ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.
౩౦ కన్నయ్యగారి సంగయ్యగారు-ముసలాపురం
౩౧ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం
౩౨ తాళ్లవలిస లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం
౩౩ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి
౩౪ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం
౩౫ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.
౩౬ తుంటుపల్లి రామారావుగారు, సంగెం.
౩౭ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు
౩౮ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.
౩౯ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము
౪౦ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము
౪౧ లక్ష్మినారాయణ గౌడు సెట్టిగారు, అందోలు
౪౨ ఇటికాల రాజేశ్వరరావుగారు - కంభంమెట్టు
౪౩ కొండంభట్లగారి వెంకన్నగారు. గుమ్మడిదల
౪౪ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం
౪౫ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-పెదవీడు.
౪౬ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె
౪౭ తుంటుపల్లి అమృతరావుగారు-సంగెం.
౪౮ మొసలి పాపిరెడ్డి మొకద్దంగారు-కొమ్మేపల్లె

అభినవ సరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం|| 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులు గారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)	...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
15	పశ్యంపుశ్యం	...	0	2	0
16	పశ్యశబ్దవిచారము	...	0	2	0
17	పురశ్చరణము	...	0	2	0
18	శంతనురాజచరిత్ర	...	0	14	0
19	వర్ణవ్యవస్థ	...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
26	భారతీయప్రబోధము (పిశుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
27	ధర్మనిర్ణయము.		0	4	0
28	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.